ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ప్రధాన పరిపాలన (రాజకీయ.బి) శాఖ

***

845
22 JAN 2014
COMMISSIONER ... ANDHRA PRADESH · HYDERABAD.

మెమో.నెం.22006 / రాజకీయ .బి/2014 తేది: 7-1-2014.

విషయం : ప్రధాన జాతీయ , సాంస్కృతిక , క్రీడల సందర్భాలలో , కాగితంతో చేసిన జాతీయ జెండాలను వినియోగించడం - ఆదేశాలు - పునరుద్ఘాటించడం – గురించి.

నిర్దేశం : 1. ప్రభుత్వ మెమో నెం.2697 /రాజకీయ.బి/2011-1, తేది: 24-1-2011.

2. ప్రభుత్వ మెమో నెం.2480 /రాజకీయ.బి/2012-1, తేది: 24-1-2012 మరియు 9-8-2012.

3. ప్రభుత్వ మెమో నెం.2480 /రాజకీయ.బి/2012-2, తేది 8 -1-2013.

4. ప్రభుత్వ మెమో.నెం. 22006 / రాజకీయ .బి/2013, తేది:23-7-2013.

***

పైన తెలిపిన 1 మరియు 4వ నిర్దేశములలో, 2002, భారత జాతీయ పతాక నియమావళిలోని నిబంధనల ప్రకారం ప్రధాన జాతీయ, సాంస్కృతిక, క్రీడల సందర్భాలలో, కాగితంతో చేసిన జెండాలను మాత్రమే వినియోగించే విధంగా చూడాలని [ ప్లాస్టిక్ తో తయారు చేసినవి కాకుండా], ఉత్సవాల తరువాత అట్టి కాగితపు జెండాలను నేలపై వదలివేయడంకాని, పారవేయడం కాని చేయరాదని అన్ని జిల్లాల కలెక్టర్లకు, అన్ని శాఖల అధిపతులకు ఆదేశాలు జారీ చేయడమైనది . కాని సంబంధిత అధికారులు, ఇన్చార్జులు, వారాలు, నెలలు తరబడి జెండాలను తొలగించనట్లయితే , వాతావరణ ఇతర కారణాల వలన, ఈ జెండాలు ముక్కలు ముక్కలుగా నేలపైపడి , స్థంబాలకు, ద్వారాలకు , తలుపులు, కిటికీలకు, భవనాలు, గోడలు మొదలగువాటికి వేలాడతాయి . కాగితపు జెండాలవలె, ప్లాస్టిక్ జెండాలు జీవవిచ్ఛిన్నాలు కావు ఇవి దీర్ఘకాలంలో కూడా నాశనం కావు. ఇది జాతీయ జెండా గౌరవానికి భంగం కలిగిస్తుంది.

2. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం ఆదేశాలను జారి చేసినప్పటికీ సంబంధిత అధికారులు సకాలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం వలన అనేక సందర్భాలలో జాతీయజెండాకు అవమానం జరగడంపై ఫిర్యాదులు, న్యాయస్థానాల కేసులు ప్రభుత్వానికి అందుతున్నాయి.

3. అందువలన 2002, భారత జాతీయ పతాక నియమావళి 2 వ భాగంలోని 1వ విభాగం [9 మరియు 10]లో గల 2.2 పేరాను మరియు జాతీయ గౌరవం పట్ల అవమానాల నిరోధక చట్టం 1971 లోని 2వ విభాగాన్ని ఈ క్రింది విధంగా పునరుద్ఘాటించడమైనదని తెలియచేయడమైనది.

పేరా 2.2 : [9] పతాకాన్ని అలంకరణ కోసం తోరణంగా, గుండ్రటి బ్యాడ్జిగాను లేదా అలంకృత వస్తువుగా లేదా మరేవిధంగాను వినియోగించరాదు.

[10]" కాగితంతో తయారుచేసిన జెండాను ప్రజలు ముఖ్యమైన జాతీయ, సాంస్కృతిక, క్రీడల వేడుకలసందర్భంగా ఊపవచ్చును. అయితే, అట్టి కాగితం జెండాలను వేడుకల తరువాత నేలపై వదలివేయడంగాని లేదా పారవేయడంగాని చేయరాదు. సాధ్యమైనంత వరకు ఆ జెండాలను వాటి గౌరవానికి భంగం కలుగని విధంగా ప్రత్యేక ప్రదేశములో వదిలివేయాలి.

1971, జాతీయ గౌరవం పట్ల అవమానాల నిరోధక చట్టంలోని 2వ విభాగం :

" భారతీయ జాతీయ జెండా" అనే పదజాలంలో భారతీయ జాతీయ జెండా లేదా ఏదైనా వస్తువుతో తయారుచేసిన లేదా ఏదైనా వస్తువుపై చిత్రించిన ఆ జెండాలోని ఏదైనా భాగం లేదా భాగాలకు చెందినా ఏదైనా చిత్రం, చిత్ర లేఖనం, రేఖాపటం లేదా ఛాయా చిత్రం లేదా ఇతర కనిపించే చిత్తరువు చేరివుంటాయి. జాతీయజెండాను అవమానించడం అనేది మూడు సంవత్సరాల వరకు పొడిగించదగు జైలు శిక్షతోను లేదా జరిమానాతోను లేదా రెండింటితోనూ శిక్షించదగు నేరం అవుతుంది.

4. రాబోవు 65వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందుగానే పత్రికలు మరియు ఎలెక్ట్రానిక్ మాధ్యమం ద్వారా చైతన్యం కల్పించే కార్యక్రమాలు ప్రారంభించాలని మరియు గణతంత్ర్య వేడుకలలో జాతీయ జెండాను తోరణాలుగా, అలంకరణ వస్తువుగా వాడకుండా రంగు రంగుల కాగితాలను మరియు పూలను ఉపయోగించాలని కరపత్రాలు పంపిణీ చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను / పోలీసు సూపరింటెండెంట్లను అందరిని / అన్ని శాఖల అధిపతులను కోరడమైనది. మరియు జాతీయ పతాకం ఎగుర వేయబడే ప్రాంతాలను గుర్తించి పై ఆదేశాలను నిష్ఠతో పాటించాలని, నియమావళిని అతిక్రమించి, జాతీయ జెండా గౌరవానికి భంగం కల్గించిన వారిని తీవ్రంగా పరిగణించి, భారత జాతీయ పతాక నియమావళి, 2002, జాతీయ గౌరవంపట్ల అవమానాల నిరోధక చట్టం, 1971 ప్రకారం శిక్షించడానికి విచారణ యోగ్యమైన నేరంగా ఉన్నందున సంబంధితులపై అవసరమైన చర్య చేపట్టవలయునని అన్ని పోలీస్ స్టేషన్లను, సంబంధిత అధికారులందరినీ/ సంబంధిత నిర్వాహకులను ఆదేశించడమైనది. మరియు విద్యాసంస్థలలో విద్యార్థులలో జాతీయ భావమును, జాతీయ పతాకం పట్ల గౌరవం పెంపొందించు కార్యక్రమములను చేపట్టాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులను ఆదేశించాలని సంచాలకులు, పాఠశాల విద్య వారిని కోరడమైనది.

5. నేటి నుండి వార్తాపత్రికలు, ఆంధ్ర ప్రదేశ్ మాసపత్రికలోనూ, ఎలక్ట్రానిక్ మాధ్యమంలో ప్రచారం కల్పించడం ద్వారా, జాతీయ జెండా పట్ల గౌరవం పెంపొందించడానికి, ప్రజలలో చైతన్యం కలిగించడానికి, విస్తృత ప్రచారం ఇవ్వాలని 2014 జనవరి 26వ తేదిన రానున్న 65వ గణతంత్ర్య దినోత్సవం ముగిసేవరకు సదరు అంశాల ప్రచారాన్ని కొనసాగించి, ప్రచారం వివరాలు ఈ శాఖకు దాఖలు చేయాలని హైదరాబాదులోని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమీషనర్ గారిని కోరడమైనది.

6. పై ఆదేశాలను అనుసరించి వారు చేపట్టిన కార్యక్రమాల నివేదికలను గణతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం ఈ శాఖకు తప్పనిసరిగా దాఖలు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను/పోలీస్ కమీషనర్లును/పోలీస్ సూపరింటెండెంట్లను తదుపరి కోర్టు కేసుల నివారణ కొరకు కోరడమైనది.

ఎస్.వి.రమణారెడ్డి,
ప్రత్యేక కార్యదర్శి, (ప్రోటోకాల్).

ఈక్రిందివారికి :

సమాచార పౌర సంబంధాల కమీషనర్, హైదరాబాద్ వారికి .
అన్ని జిల్లాల కల్లెక్టర్లకు / పోలీస్ కమిషనర్లు అందరికి.
అన్ని జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లకు.
సంచాలకులు, పాఠశాల విద్య, హైదరాబాద్ వారికి.
భూపరిపాలన ప్రధాన కమీషనర్, హైదరాబాద్ వారికి .
శాఖాధిపతులందరికి .
పోలీస్ డైరెక్టర్ జనరల్, హైదరాబాద్ వారికి
ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ కార్యదర్శి, హైదరాబాద్ వారికి .
గవర్నర్ గారి కార్యదర్శి, హైదరాబాద్ వారికి .
రిజిస్ట్రార్ , ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు, హైదరాబాద్ వారికి.
ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని విశ్వ విద్యాలయాల రిజిస్ట్రార్లు అందరికి.
ప్రధాన పరిపాలన [ ప్రచార విభాగం ] శాఖ, సచివాలయం, హైదరాబాద్ వారికి.
సచివాలయము లోని అన్ని శాఖలకు.
ఐ.టి.శాఖ వారికి ( పై ఆదేశాలను ప్రభుత్వ వెబ్సైటు ద్వారా ప్రకటించవలసినదిగా కోరడమైనది.)
శ్రీ.ఎం. రాజ్ కుమార్, న్యాయవాది, ఇంటినెంబరు:3-6-348 /33 మరియు 34, బషీర్బాగ్ , హైదరాబాద్ – 29.
స్టాకు ఫైలు/విడి ప్రతి .

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

కె. లక్ష్మీ భవాని
విభాగాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంకేతిక విద్యాశాఖ

సాంకేతిక విద్యాశాఖ కమీషనరు
కార్యాలయము, ఆంధ్రప్రదేశ్
హైదరాబాదు.

మెమో.నెం: H1/110/2012 తేది: 25.01.2014

విషయము: ప్రధాన జాతీయ, సాంస్కృతిక, క్రీడల సందర్భాలలో, కాగితంతో చేసిన జాతీయ జెండాలను వినియోగించడం - ఆదేశాలు - పునరుద్ఘాటించడం - గురించి.

నిర్దేశము: ప్రభుత్వ మెమో.నెం: 22006/రాజకీయ.బి/2014, తేది: 07.01.2014.

ప్రభుత్వ పరిపాలన శాఖ ద్వారా జారీ చేయబడిన ప్రధాన జాతీయ, సాంస్కృతిక, క్రీడల సందర్భాలలో, కాగితంతో చేసిన జాతీయ జెండాలను వినియోగించడం, ఆదేశాలు, పునరుద్ఘాటించడం గురించి జారీ చేయబడినది.

~~ఈ~~ సందర్భంగా సాంకేతిక విద్యాశాఖ పరిపాలనల క్రింద పని చేయుచున్న ప్రభుత్వ / ప్రైవేటు / ఎయిడెడ్ / అన్-ఎయిడెడ్ / సెకెండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ కళాశాలలకి పైన తెలిపిన నిర్దేశాలు తెలియపర్చడమైనది.

జత పరిచినది: పైన పేర్కొన్న

యు.వి.ఎస్.ఎన్.మూర్తి
సంచాలకుల కొరకు.

ప్రతి
ప్రభుత్వ / ఎయిడెడ్ / ప్రైవేటు / సెకెండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ కళాశాలలు
ప్రాంతీయ సంయుక్త సంచాలకులు హైదరాబాదు / కాకినాడ / తిరుపతి
కార్యదర్శి,
రాష్ట్ర సాంకేతిక విద్యా మరియు శిక్షణ మండలి, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది//

సంచాలకుల కొరకు
కె.